ప్రజాశక్తి

సోమవారం 22 ఏప్రిల్ 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

నాడు ప్రజా 'కలెక్టర్'.. నేడు ప్రజా సేవకొచ్చారు.. !

-వేల కోట్ల కలిగిన అభ్యర్థుల మధ్య ..

-ఉన్నత విలువలు కలిగిన కె.రాజు

-ఇండియా బ్లాకే ఆయన బలం

ఒకప్పుడు ఆయన నెల్లూరు జిల్లా కలెక్టర్..ఎందరో పేద ప్రజలకు తన అధికారంతో మేలు చేసి ప్రజా కలెక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు..దళిత ఉన్నతాధికారిగా రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు...సారా వ్యతిరేక..అక్షరాస్యతా.. పొదుపు ఉద్యమంలో ఆయన ప్రజా పక్షాన నిలిచారు. ఇప్పుడు ప్రజలకు మరో కోణంలో సేవ చేయడానికి ఇండియా బ్లాక్ అభ్యర్థిగా ముందుకొచ్చారు. 35 సంవత్సరాల క్రితం కలెక్టర్‌గా పనిచేసి వెళ్లి ఇప్పుడు మళ్లీ ప్రజల మధ్యకు రావడంతో అనేక మంది ప్రజలు గుర్తించి, ఆదరిస్తున్నారు. వామపక్షాల బలం, కాంగ్రెస్ పార్టీ సాంప్రదాయ ఓటింగ్ కలిసొచ్చే అవకాశం ఉంది. టిడిపి, వైసిపి అభ్యర్థులు వేల కోట్లకు అధిపతులు..ఒక సాధారణ ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి మధ్య జరుగుతోన్న పోటీగా ప్రజలు చూస్తున్నారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కొప్పోలు రాజు ఈ పేరు ఇప్పటి తరానికి తెలియకపోవచ్చు... 1988 సమయంలో ఉన్న వ్యక్తులకు సుపరిచితమైన పేరు. జిల్లాలో ఎందరో కలెక్టర్లు వచ్చారు. వెళ్లారు. కొందరు మాత్రమే ప్రజలకు గుర్తుండి పోయారు. కలెక్టర్ వ్యవస్థ ఏర్పడ్డాక 92 మంది కలెక్టర్లు ఇక్కడ పనిచేశారు. ఒక ఎస్ఆర్ శంకరన్, కలెక్టర్ సుజాతారావు, కలెక్టర్ కె. రాజు ఇలా కొందరు మాత్రమే ప్రజల్లో ఉండిపోయారు. కొప్పోలు రాజు 1988 నుంచి 1992 వరకు కలెక్టర్‌గా పనిచేశారు. అప్పట్లో అక్ష్యరాస్యతా ఉద్యమం సాగింది. జెవివి వంటి సంస్థలు, కొందరు కళాబృందాలతో చదువు విలువ చెప్పి, రాత్రి బడులు నిర్వహించారు. ఊరూరా వెళ్లి ప్రజలను చైతన్యం చేశారు. అప్పట్లోనే జిల్లా అక్షరాస్యతా శాతం భారీగా పెరి గింది. సంతకం కూడా చేయడం రాని పేదలకు సంతకం చేయడం, పేపర్ చదవడం వంటి అవకాశాలు ఆయన కల్పించారు. మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం రచించిన సీతమ్మ కథ పాఠం. పుస్తకాల్లో ప్రచురితమైంది. రాత్రుల్లో చదువుకునే మహిళలు మద్యం వల్ల జరిగే నష్టాన్ని బాధలను గుర్తించి కొండాపురం మండలం, దూబగుంట గ్రామంలో రోశమ్మ వంటి మహిళలు కొంగు బిగించారు. " మా ఊరికి సారా వద్దు " అంటూ పల్లె పల్లె కదిలింది. మహిళా ఉద్యమానికి సిపిఎం, ప్రజా సంఘాలు, జెవివి, టిడిపి వంటి పార్టీలు మ ద్దతు పలికాయి. ప్రభుత్వాధి కారిగా తన విధులు నిర్వహిస్తూ, ప్రజా పోరా టాలకు సహకరించారని ఇప్పటికీ కథలు కథలు గా చెప్పుకుంటారు.

కె. రాజు

ఇండియా బ్లాక్ కాంగ్రెస్ అభ్యర్థి (నెల్లూరు పార్లమెంట్)

నేడు ప్రజా సేవచేయడానికి..!

ప్రభుత్వ ఉద్యోగిగా తాను చేసిన సేవలకు బిన్నంగా రాజకీయ నాయకునిగా ఇప్పుడు ఇండియా బ్లాక్ అభ్యర్థిగా కె. రాజు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. నెల్లూరు కలెక్టర్‌గా పనిచేసి వెళ్లిన తరువాత 2లో

సిబిఐ విచారణ జరిపే దమ్ముందా..!

చంద్రబాబు సర్వేపల్లికి ఏమీ చేయలేదు -కాకాణి గోవర్ధన్‌రెడ్డి

మీడియాతో మాట్లాడుతున్న 'కాకాణి'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తనపై చేసిన అభియోగాలపై విచారణ జరిపే దమ్ముందా అని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పొదలకూరులో జరిగిన సభలో జనం లేక వెలవెల పోయిం దన్నారు. చంద్ర బాబు మాట్లాడే టప్పుడు తక్కువ మంది జనం ఉన్నార న్నారు. చంద్రబాబు నాయుడు ప్రతి సారి తనపై నిందలు మోపు తున్నారని, వాటిని నిరూ పించడానికి సిద్ధ ంగా ఉన్నారా అన్నారు. తాను కోర్టును కోరు తానని, చంద్రబాబు పై 2లో

రూ.6.19 లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం, నగదు అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని ఎస్‌పి కె.ఆరీఫ్ హాఫీజ్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లా డారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మ రం చేశామన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాలలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటు సారా, గంజాయి మొదలగు ఇతర అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంట న్నామన్నారు. ఆదివారం నిర్వహించిన తనిఖీలల్లో తగిన 2లో

ఎస్‌పి ఆరీఫ్

'బుర్రా' ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరు తొమ్మిదో సచివాలయం 15వ వార్డు ఎర్రగుంటపాలెంలో వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఇంటింటా ప్రచారం చేశారు. ముందుగా గ్రామదేవత శ్రీ పోతురాజు స్వామి గడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రచారం ప్రారంభించారు. పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, సచివాలయం కన్వీనర్లు దేవరకొండ ఆదిలక్ష్మి, షేక్ హాఫీజ్ వైఎస్ఆర్సిపి నేతలు మూసంగి వెంకట స్వామి, తానికొండ శ్రీను, షేక్ కరీమునిషా, దార్ల రాయుడు, తానికొండ రవి, సిహెచ్ నాగమల్లి, షేక్ మున్నా, మొగల్ షరీఫ్ బేగ్, శ్యామల శ్యాము, దార్ల మురళి, తలారి సాయి, సయ్యద్ అన్వర్, షేక్ షాకీర్, సయ్యద్ దస్తగిరి, మల్లె నరసింహం, పారాబత్తుల మాల్యాద్రి, బుట్టే శ్రీనివాసులు ఉన్నారు.

ప్రచారంలో బుర్రా మధుసూదన్ యాదవ్

ఇంటూరి సౌజన్య ప్రచారం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య పుట్టినిల్లు కలవళ్లలో ఆదివారం ప్రచారం చేపట్టారు. గ్రామస్తులు, బంధువులు ఆమె వెంట అడుగులు కలిపారు. ఎన్‌డిఎ కూటమి తరపున ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను ఆదరించాలని ఆమె కోరారు. ఆమె వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ స్తులు ఉమ్మడిగా విరివిగా పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ఇంటూరి సౌజన్య

వివిఎస్‌యు అధ్యాపకుడికి యువ ఆచార్య అవార్డు 7లో

కసుమూరు దర్గాలో నటుడు సుమన్ ప్రార్థనలు 8లో

కందుకూరులో ముగ్గురూ రియల్టర్లు.. బిల్డర్లే..! 4లో

భారీగా మద్యం పట్టివేత

ఖరీదైన మూడు కార్లు స్వాధీనం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఇబి) అధికారుల మెరుపు దాడుల్లో భారీగా మద్యం పట్టుబడింది. సెబ్ అధికారులు ఆదివారం ఇచ్చిన ప్రకటన మేరకు వివరాలిలా వున్నాయి..నెల్లూరు అడిషనల్ ఎస్‌పి (సెబ్) ఆదేశాల మేరకు ఇంటెలిజెన్స్ వింగ్, నెల్లూరు ఇందుకూరుపేట ఎస్ఇబి అధికారులు ముత్తుకూరు మండలం, పంటపాలెం గ్రామంలో దాడులు నిర్వహిం చారు. ఈ దాడుల్లో తెలంగాణ రాష్ట్రం శంకరపల్లి, కె. వి రంగారెడ్డి ప్రాంతానికి చెందిన మారు సుధాకర్ రెడ్డి, సికింద్రాబాద్ బేగంపేట ప్రాంతానికి చెందిన చిలకా రాము, అనకాపల్లి జిల్లా కోట ఊరట్ల మండలం బోడపాలెం గ్రామానికి చెందిన లోకవరపు వెంకట రమణ, ముత్తుకూరు మండలం పంటపాలెం ఈపూరు గ్రామానికి చెందిన పుచ్చ కాయల నాగేశ్వ రావులు అక్ర మంగా మూడు కార్లలో తరలిస్తున్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసు కున్నారు. నింది తుల నుంచి మద్యంతో పాటు మూడు కార్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి, రిమాండ్ కోసం కోర్టుకు తరలించినట్లు సెబ్ అధికారులు తెలిపారు. ఎన్నికల వేళ అత్యంత ఖరీదైన కార్లలో భారీగా మద్యం పట్టుబడడం జిల్లా వ్యాప్తంగా సంచలనమైంది. ఇంతకూ ఈ అక్రమం మద్యం ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారు. అక్రమ మద్యం వెనుక ఎవరి హస్తం ఉందనే వివరాలు తెలియాల్సి ఉంది. ఏదేమైనా మరో 15 రోజుల్లో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో భారీగా పట్టుబడ్డ అక్రమ మద్యం సమాచారం సర్వత్రా చర్చనీ యాంశంగా మారింది.

సెబ్ అధికారుల అదుపులో ఉన్న మద్యం, కార్లు

'వలేటి'కి సిపిఐ నివాళులు..

ప్రజాశక్తి-కందుకూరు
పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బోధి సురేష్ బాబు ఆధ్వర్యంలో దివంగత వలేటి రాఘవులు మూడో వర్ధంతి వేడుకలు ఆదివారం జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు రావుల వెంకయ్య పాల్గొని మాట్లాడారు. కందుకూరులో పార్టీకి మొట్టమొదటి సభ్యులుగా ఉన్న వ్యక్తి వలేటి రాఘవులని అన్నారు. . భారత కమ్యూనిస్టు పార్టీ కందుకూరులో స్థిరంగా నిలబడిందంటే అందుకు ఆయన చేసిన పోరాటాలే ముఖ్య కారణమని తెలిపారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి తమ పోరాట ప్రతిమ ద్వారా ప్రతి ఒక్కరికి ఓనమాలు నేర్పించిన వ్యక్తి వలేటి రాఘవులు అని కొనియాడారు. తొలుత రాఘవులు స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. వలేటి రాఘవులు కుటుంబ సభ్యులు స్టాలిన్, కోటేశ్వరమ్మ, ప్రమీల, మల్లికార్జున, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై. ఆనంద్ మోహన్, సిపిఐ నాయకులు డి ఆది నారాయణ, ఎం లక్ష్మీనారాయణ, ఎన్. నరసయ్య, కృష్ణ బాబు, రమణయ్య, దుర్గా ప్రసాద్, బాల బ్రహ్మ చారి, రాము, జి రాము, జలదంకి రమణ య్య, నరేష్, ఉప్పుటూరు మాధవరావు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాఘవులు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిపిఐ నాయకులు

వైసిపి నాయకుల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -లింగసముద్రం :కందుకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ మండలంలో పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆదివారం మండలంలోని మొగిలిచర్ల, వెంగళాపురం,యర్రారెడ్డిపాలెం, మాలకొండ రాయునిపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేశారు. తొలుత మొగిలిచర్ల, నరసింహాపురం గ్రామంలో మాట్లాడారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరముందన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కష్ణయ్య, వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వరికూటి కష్టారెడ్డి, సర్పంచులు లక్ష్మీ నరసింహ, డబ్బుగొట్టు మల్లికార్జున, వంటేల శ్రీ నివాసులు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మేకనబోయిన శ్రీనివాసులు, వైసిపి నాయకులు కొలికి కొండలరావు ,మలిరెడ్డి నరసింహారెడ్డి, వెన్నపూస కొండారెడ్డి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రచారంలో బుర్రా మధుసూదన్ యాదవ్

సిబిఐ విచారణ జరిపే దమ్ముందా..!

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ఆబి యోగాలపై సిబిఐ విచారణకు సిద్ధంగా ఉన్నారా అన్నారు. సర్వే పల్లి సభలో చంద్రబాబు పెద్ద ఎత్తున హామీలు గుప్పించారని, ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. గతంలో ఆయన ఇచ్చిన హామీలు ఎలా అమలు చేశారో ప్రజలు చూశారని, మరోసారి నమ్మడానికి సిద్ధంగా లేరని తెలిపారు. సర్వేపల్లిలో కెజిఎఫ్ అని తనను విమర్శించారని, తాను సర్వేపల్లిలో ఏం చేశారో చూపిస్తానని, అందుకు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. తాను చేసిన అభివృద్ధి చూస్తే కుప్పంలో ఎందుకు చేయలేకపోయామా అని బాధపడుతారన్నారు. పొదలకూరు సభకు జనం రాకపోతే అందుకు కారణం తానని ప్రచారం చేస్తున్నారన్నారు. సోమిరెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ చదవి వెళ్లారన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమం పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. కోర్టు కేసులో సిబిఐ తనకు క్లీన్ చిట్ ఇచ్చిందని పదే పదే అబద్దాలు ప్రచారం చేస్తే జనం నమ్మరన్నారు.

రూ.6.19 లక్షల నగదు స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నామన్నారు. సంతపేట పరిధిలో రూ. 1,89,700/-, కావలి రూరల్ పరిధిలో రూ.1,79,500/-, గుడ్లూరు పరిధిలో రూ. 1,40,000/-, రాపూరు పరిధిలో రూ.1,09,800/- నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.కందుకూరు రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో పేకాట స్థావరాలపై పోలీసులు ఆకస్మిక తనిఖీలునిర్వహించి 5 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి నుంచి రూ.40.320లు స్వాధీనం చేసుకున్నామన్నారు. సైదాపురం పరిధిలో-22, వేదాయపాలెం-14, ఉదయగిరి-12, దుత్తలూరు-7, చేజెర్ల-10, కలువాయి-15, కందలేరు-20, టి.పి గూడూరు-15, వింజమూరు-12, ఎఎస్ పేట-6, ఎఫ్‌జె వాష్-1100 లీటర్లు, ఎస్ఈబి-420 మద్యం బాటిళ్లను సీజ్ చేశామన్నారు.

నాడు ప్రజా 'కలెక్టర్'.. నేడు ప్రజాసేవకొచ్చారు..!

(మొదటి పేజీ తరువాయి)

అనేక మంది ముఖ్య మంత్రుల వద్ద పనిచేశారు. ఇరిగేషన్, డిఆర్‌డిఎ, సిఎం కార్యదర్శి ఉన్నత పదవుల్లో పనిచేశారు. 1981 ఐఎఎస్ బ్యాచ్‌కి చెందిన ఆయన 2013లో విఆర్ఎస్ తీసుకున్నారు. మూడేళ్ల సమయం ఉండగానే కాంగ్రెస్‌పార్టీలో కీలకమైన నాయక త్వంలో వెళ్లారు. గతంలో ఆయన నేషనల్ అడ్వయిజరీ కౌన్సిల్ (ఎన్ఎసి)లో పనిచేశారు. యుపిఎ ప్రభుత్వ సమయంలో పనిచేయడంతోపాటు, రాహుల్ గాంధీ కార్యదర్శిగా పనిచేశారు. ఢిల్లీలో ఉన్నత స్థాయిలో పనిచేసిన ఆయన నేడు నెల్లూరు ప్రజల ప్రజాతీర్పు కోసం వచ్చారు..

ఇండియా బ్లాకే బలం..!

ఇండియా బ్లాక్ కాంగ్రెస్ అభ్యర్థిగా కె. రాజు పనిచేస్తున్నారు. జిల్లాలో ఒకప్పుడు కాంగ్రెస్ బలంగా, సాంప్రదాయ ఓటింగ్ కలిగి ఉండేది. కాంగ్రెస్‌కు నెల్లూరు బలమైన కోటగా నిలబడింది. రాష్ట్ర విభజన తర్వాత ఆపార్టీ కొంత ఇబ్బందుల్లో పడింది. ఇప్పుడు రాజు అభ్యర్థిగా రావడంతో పాత తరం నేతలు, కొన్ని సంఘాలు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఉమ్మడి పనిచేస్తున్నారు. సిపిఎం, సిపిఐ, పార్టీల ప్రజా పునాది రాజుకు కలిసొచ్చే అంశంగా ఉంది. టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి కోట్లతో ఓట్ల ఆట ఆడుతున్నారు... దేశంలోని ఉన్నత చదువు చదువుకొని, ఉన్నతంగా జీవించి ప్రజలనే నమ్ముకొని రాజు ముందుకుపోతున్నారు. ప్రజలు ఎవరి పక్షాన నిలుస్తారో చూడాలి..

వధూవరులకు ఆశీర్వాదం

వలేటివారిపాలెం : మండలంలోని సింగమనేనిపల్లె గ్రామానికి చెందిన నవులూరి రత్తయ్య చెంచమ్మ దంపతుల కుమారుడు వంశీ వర్ధన్ కు కందుకూరు పట్టణం ముప్పరాజు కోటేశ్వరరావు విజయలక్ష్మి దంపతుల ఏకైక కుమార్తె శ్రీకళ తో వివాహం జరిగింది.శ్రీ వెంగమాంబ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ వివాహ వేడుకకు కందుకూరు నియోజకవర్గ టిడిపి నేత హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట పలువురు టిడిపి నేతలు ఉన్నారు.

ఘనంగా 'మానుగుంట' జన్మదిన వేడుకలు

కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు : ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్క రించుకుని అభిమానులు తమ తమ నాయకుని పేరు మీద పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ అధినేత సన్నారెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. ఇందులో భాగంగా కోవూరు రోడ్డులో బొగ్గుల సంఘం, ఇప్పగుంట రోడ్డులో మార్కెట్ యార్డు వెనక భాగంలో వెనుక రోడ్డులో ఉన్న 100 కుటుంబాలకు పౌష్టికాహారం తో కూడిన భోజనం అందించారు. దండే రమేష్, తోట దీపు, దాసు మాస్టర్ , మానుగుంట మహీధర రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వ్యక్తిగత పనుల కారణంగా మహీధర్ రెడ్డి హైదరాబాద్ వెళ్ళినందు వలన అభిమానులకు ఆయన వ్యక్తిగతంగా అందుబాటులో లేకపోయారు. అయినప్పటికీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారీ కేక్‌ను కట్ చేసి ఆనందంగా పంచుకున్నారు. ని మ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుక జరిగిన అనంతరం కందుకూరులోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోను, కోవూరు రోడ్డులోని మానసిక వికలాంగుల పాఠశాలలో పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

వైసిపి కార్యాలయంలో

ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలను పామూరు రోడ్డులోని వైసిపి కార్యాలయంలో వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అభిమానుల కోలాహలం మధ్య భారీ కేకును కట్ చేసి మహీధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, జె సి ఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, వైయస్సార్సీపి పార్టీ నాయకులు షేక్ హమీదు, గణేశం గంగిరెడ్డి జాజుల కోటేశ్వరరావు కందుకూరు శ్రీనివాస దీక్షితులు,తానికొండ శ్రీను పెయల వెంకట రమేష్ యాదవ్, ఇంటూరి హరిబాబు, గౌడ పేరు ఆనందరావు, చనమాల కోటేశ్వరరావు మహిళా నాయకులు తలారి ప్రసన్నకుమారి, షేక్ కరీమున్నీ బిరుదుల సంధ్యారాణి ఉన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రమైన లింగ సముద్రంలోని వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మహీధర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని వైసిపి మండల కన్వీనర్ పిచ్చ పాటి తిరుపతిరెడ్డి కేక్ ఏర్పాటు చేసి కట్ చేశారు. జెసిఎస్ కన్వీనర్ వరికూటి కష్టారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ షఫీ,మాలకొండ రాయుని పాలెం సర్పంచి వంటేల శ్రీనివాసులు, వైసిపి నాయకులు మాచెపల్లి మాల్యాద్రి, వెన్న పూస కొం డారెడ్డి, రాచగర్ల మాల కొండయ్య, చెంచు రామయ్య, కిలారి సురేంద్ర, సుంకిరెడ్డి సురేంద్ర, పుచ్చకాయల సురేష్ ఉన్నారు.

లింగసముద్రంలో..

వలేటివారిపాలెం : మానుగుంట మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వైసిపి మండల అధ్యక్షులు పరిటాల వీరస్వామి మాట్లాడారు. కందుకూరు నియోజకవర్గానికి మాను గుంట చేసిన అభివృద్ధి మరువ లేనిదన్నారు. మరెన్నో జన్మదిన వేడుకలను మానుగుంట జరుపుకోవాలని ఆకాంక్షించారు.

గుడ్లూరు : కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను స్థానిక వైసీపీ కార్యాలయంలో కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పులి రమేష్ పలువురు సర్పంచులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. మండల వైసీపీ నాయకులు గొర్ల రమేష్, గాజుల కిషోర్, చిట్యాల రవీంద్ర ,సురేష్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

సర్వేపల్లిలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కాకాణి కళ్లల్లో స్పష్టంగా కనిపిస్తున్న ఓటమి భయం. జూన్ 4 తర్వాత ఎదురయ్యే పరిస్థితులపై తీవ్ర కంగారు మొదలయ్యిందని టిడిపి నాయకులు తెలిపారు. ముత్తుకూరు మండలం కృష్ణపట్నం పంచా యతీకి చెందిన తొమ్మిది కుటుంబాలు తెలుగు దేశం పార్టీలో చేరారు.నెల్లూరు వేదాయ పాళెం లోని కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆత్మీయ ఆహ్వానం పలికిన సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి టీడీపీలో చేరిన వారిలో మోచర్ల వెంకట రమణయ్య, నన్నం మహేష్, దాసరి నాగరాజు, కోకిలి రత్నయ్య, పనబాక జయరాజ్, పనబాక సుమన్, కైలాసం సుందరయ్య, కైలాసం రాజన్, రాయపు ప్రతాప్‌లకు పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలం, ఇనమడుగు గ్రామంలో వైసిపి ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తదితరులు, ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ఎన్నికల ర్యాలీలో పెద్ద ఎత్తున ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు సిటీ నియోజకవర్గం 15వ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పొంగూరు నారాయణలకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు నిరుపేదలు నివసించే ప్రాంతాల్లో ప్రచారం చేయడం జరిగిందని, ఏ ఇంటికి వెళ్తున్నా తమను అపూర్వంగా ఆదరిస్తున్నారన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీలో భాగంగా చెప్పిన సూపర్ సిక్స్ గ్యారెంటీలు ప్రజల్లో బలంగా పాతుకుపోయి ఉన్నాయ, నేడు కూటమికి లభిస్తున్న అపూర్వ స్పందనకు బీజం అక్కడే పడిందన్నారు.

టీడీపీ కార్యకర్తపై దాడి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తెలుగుదేశం పార్టీ కార్యకర్తపై దాడి జరిగింది. ఈ దాడిలో టీడీపీ కార్యకర్తకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు తెలిపిన మేరకు వివరాలిలా వున్నాయి. మండలంలోని కోడూరు పంచాయతీ వెంకటేశ్వరపాలెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త పామంజీ శ్రీరాములు అనే వ్యక్తిపై ఈ నెల 20వ తేదీ రాత్రి దాడి జరిగింది. పొదలకురులో జరిగిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగ సభకు వెళ్లి వస్తున్న శ్రీరాములును అడ్డగించి వైసిపికి చెందిన పామంజీ ఈశ్వరయ్య మరో నలుగురితో కలసి రాళ్ళ, కత్తులు, గొడ్డలితో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ శ్రీరాములు సమాచారాన్ని స్థానికుల ద్వారా అందుకొన్న 108 సిబ్బంది హుటాహుటిన నెల్లూరులోని మెడికోవర్ ఆస్పత్రికి తరలించింది. దాడిలో శ్రీరాములు తలకి బలమైన గాయాలయ్యాయి. ప్రస్తుతం శ్రీరాములు ఆరోగ్యం ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది. టీడీపీ కార్యకర్త శ్రీరాములుపై జరిగిన దాడి ఘటనతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధి హామీ ఆడిట్ వాయిదా

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలో గత సంవత్సరంలో జరిగిన జాతీయ ఉపాధి హామీ పనులపై ఆడిట్ బృందం మండలానికి వచ్చింది. మండలంలో జరిగిన ఉపాధి పనులకు సంబంధించిన ఫైల్స్‌ను ఫీల్డ్ అసిస్టెంట్లు ఆడిట్ బృందానికి అందజేశారు. ఆడిట్ బృందం గ్రామాలలో జరిగిన పనులపై వెరిఫికేషన్ చేయాల్సి ఉండగా ఆడిట్ బృందానికి ఉన్నతాధికా రుల నుండి ఫోన్ రావడంతో వాయిదా పడింది.

సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే సిఎం జగనన్న ధ్యేయమని ఆదాల హిమబిందు తెలిపారు. ఆదివారం 1వ డివిజన్లో వైసిపి శ్రేణులు, ప్రజలు, మహిళలు, యువకులతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.మళ్లీ గెలిచింది జగనే.. రూరల్ లో విజయ దుందుభి మోగించేది తండ్రియేనని తెలిపారు. ఏ గడపకి వెళ్లిన మా ఓటు వైసీపీకే అంటున్నారు ప్రజలు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడిచిన ఐదేళ్ల పరిపాలనలో ప్రజలకు అందించిన సంక్షేమం ద్వారా ప్రతి గడపకు లబ్ధి చేకూరిందన్నారు. నెల్లూరు రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కుమార్తె ఆదాల హిమబిందు చెప్పారు. రాష్ట్రంలో మళ్లీ తిరిగి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయ మన్నారు. నెల్లూరు నియోజకవ ర్గంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజయ దుందుభి మోగించ డం ఖాయమన్నారు. ప్రజల మనసుల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆదాల ప్రభాకర్

ప్రచారంలో ఆదాల కుమార్తె ఆదాల హిమబిందు

రెడ్డి సుస్థిర స్థానాన్ని సంపాదిం చుకున్నారని వెల్లడించారు. రూరల్ నియోజకవర్గంలో రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి అతితక్కువ కాలంలో 150 కోట్ల రూపాయల పైబడి నిధులతో అభివృద్ధి చేయడం వంటి అంశాలను ప్రజలు స్వయంగా వివరించారు. రానున్న ఎన్నికల్లో తాము వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు అందించి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఓటు వేయడం జరుగుతుందని బహిరంగంగా చెప్పడం చాలా గర్వంగా ఉందన్నారు. వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజయానికి మద్దతుగా నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి దిశనిర్దేశంలో ఆదాల హిమబిందు ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తు న్నారు.కార్యక్రమంలో నాగరాజ్ గౌడ్, లేబూరు పరమేశ్వర రెడ్డి, లక్ష్మీ నారాయణ రెడ్డి, ఒట్టూరు సుధాకర్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రాంప్రసాద్‌కు సన్మానం



సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కావలి రూరల్

మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో ఆదివారం మాజీ జెడ్పిటిసి మండల అధ్యక్షులు నాయుడు రాంప్రసాద్ నిన్న పొదలకూరులో చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరడంతో సిరిపురం గ్రామంలోని నాయుడు రాంప్రసాద్ ఇంటి వద్ద టిడిపి నాయకులు కార్యకర్తలు బాణాసంచా పేల్చి ఘనంగా సంబరాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిరిపురం తెలుగు దేశం పార్టీ నాయకులు గంట మల్లికార్జున్ మాట్లాడుతూ మాజీ జెడ్పిటిసి మండల అధ్యక్షులు నాయుడు రాంప్రసాద్ నిన్న చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడంతో ఆయన్ను ఘనంగా సన్మానించా మన్నారు. నాయుడు రాంప్రసాద్ మాట్లాడుతూ గతంలో తాను తెలుగుదేశం పార్టీలో ఉన్నానని కొన్ని అనివార్య కారణాల వల్ల వైసిపిలోకి వెళ్లడం జరిగిందన్నారు. మళ్లీ తిరిగి తన సొంత గూటికి రావడం తనకెంతో సంతోషకరంగా ఉందన్నారు. తాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అలాగే తనకు ఇచ్చిన గౌడ్ సంఘం రాష్ట్ర డైరెక్టర్ పదవికి రాజీనామా చేసి నిన్న పొదలకూరులో చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ చేరినట్లు తెలిపారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డిని అలాగే ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కష్టపడి మేమందరం పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం గోవర్ధన్, మల్లెల రత్నంరాజు, బోదు మాల్యాద్రి, పెంచల ప్రసాద్, యాదయ్య, ఉప్పాల తిరుపాలు, బాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మంచిచేసే వారిని ఆదరించండి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజలకు మంచి చేసే వారికి ఓటేసి గెలిపించాలని నెల్లూరు రూరల్ వైసిపి అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఆదివారం 19వ డివిజన్లో కె.వి.ఆర్ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.40 సంవత్సరాల రాజకీయ చరిత్ర, 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పని చేసిన నారా చంద్రబాబు నాయుడు పేరు చెబితే ఎప్పటికీ గుర్తుకొచ్చే ఒక్కటంటే ఒక్క పథకమైన ఉందా అని...?? సూటిగా ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో నివసించేవారు చదువుకున్న చాలా తెలివి కలిగిన వారని వారందరూ విజ్ఞతతో ఒకసారి ఆలోచించి నేటి రోజుల్లో ప్రజలకు ఎవరు మేలు చేస్తున్నారు...అని గమనించి ఓటు వేసేందుకు ముందుకు రావాలని కోరారు. చదువుకున్న వారు ముఖ్యంగా పేద ప్రజలకు ఎవరైతే మేలు చేస్తున్నారో అని ఆలోచించి అటువంటి మంచి వ్యక్తులకు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో అన్ని

ప్రచారంలో ఆదాల ప్రభాకర్‌రెడ్డి

విషయాలు తెలిసినవారితో ప్రత్యేకంగా సమావేశం కావడం, వారితో అనేక విషయాలు మనసేపి మాట్లాడుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసిన కె.వి.ఆర్ శ్రీనివాసులు రెడ్డిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. సమావేశంలో పాల్గొన్న పలువురు స్థానికలు మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని కోరుకునే మీలాంటి మంచి వ్యక్తులకు మా మద్దతు ఎప్పుడు ఉంటుందని తెలియజేశారు.కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి, స్థానిక డివిజన్ ఇన్‌ఛార్జీలు పచ్చ రవి, వారాల లక్ష్మీనారాయణ, జల్లి కుమార్, పార్టీ నాయకులు పుట్టా విజయకుమార్ రెడ్డి, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రచారంలో నారాయణ కుమార్తె సింధూర

ప్రజాక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సూపర్ సిక్స్ పథకాలు నారా చంద్రబాబు నాయుడు ఇంటింటికి అందిస్తారని దీంతో పేదరికం దూరమవుతుందని మాజీ మంత్రి పొంగూరు నారాయణ కుమార్తె సింధూర పేర్కొన్నారు.నెల్లూరు నగరం 47వ డివిజన్ అగ్నిపేట, సవరాలవీధి తదితర ప్రాంతాల్లో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని ఇంటింటికెళ్లి... టీడీపీ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందచేశారు. 2014 నుంచి 2019 వరకు నారాయణ చేసిన అభివృద్ధిని ప్రజలకి తెలియజేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి... ఎంపీగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా నారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఏ ఇంటికెళ్లినా తెలుగుదేశం పార్టీనేగెలిపించుకుంటామని రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకే ఓటేస్తామని ప్రజలే చెబుతుండడం ఆనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ టిడిపి ఉపాధ్యక్షుడు సుబ్బారావు, గణేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో విజయసాయిరెడ్డి

వచ్చే ఐదేళ్లలో మెరుగైన పథకాలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వచ్చే ఐదేళ్ల కాలంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి మెరుగైన పాలనాతో సంక్షేమ ఫలాలను అందిస్తారని వైసిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం 53వ డివిజన్ లో ఆదివారం నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, పార్టీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎండీ ఖలీల్ అహ్మద్ లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ...

ప్రతి ఇంటికీ వెళ్లి వారు సమస్యలను తెలుసుకుంటున్నామని, ఈ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వారికి వివరిస్తూ వచ్చే ఐదేళ్ల కాలంలో ఏ ఏ కార్యక్రమాలు అమలు చేస్తామో ప్రజలకు వివరిస్తూ ఓటు వేయాలని కోరుతున్నామన్నారు. టిడిపి అభ్యర్థులు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణలు ఈ సిటికి ఏమి చేశారో చెప్పుకుని తిరగలేని పరిస్థితి వారికి ఉందన్నారు..వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దళిత,గిరిజన,బడుగు,బలహిన వర్గాల పార్టీ అని చెప్పారు.

వినియోగదారుల ఫోరంలో పలువురు నియామకం

ప్రజాశక్తి వరికుంటపాడు

ఎపి కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా వరికుంటపాడుకు చెందిన బత్తల వెంకట దివ్య కిషోర్, స్టీరింగ్ అండ్ మోనిటరింగ్ జిల్లా ప్రెసిడెంట్ బంకా వెంకటేష్‌ను నియమిస్తూ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కుడారి తిరుపాలు ఉత్తర్వులు జారీ చేశారు. ఫోరం వరికుంటపాడు శాఖలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చల్లగాలి వెంకట్ మోహన్ బత్తల వెంకట దివ్య కిషోర్, బంకా వెంకటేష్‌కు ఐడి కార్డ్ అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బత్తల వెంకట దివ్య కిషోర్, బంకా వెంకటేష్ మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిబద్ధతతో పనిచేసే ఫోరం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
సోమవారం 22 ఏప్రిల్ 2024

ముగ్గురూ రియల్టర్లు..బిల్డర్లే..

టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు | వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన యాదవ్ | స్వతంత్ర అభ్యర్థి ఇంటూరి రాజేష్

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు శాసనసభ నియోజకవర్గ ఎన్నికల బరిలో ముగ్గురు ప్రధాన అభ్యర్థులూ స్థిరాస్థి వ్యాపార రంగానికి చెందినవారే. ఈ రంగంలో కోట్లు సంపాదించినవారే.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బుర్రా మధుసూదన్ యాదవ్, తెలుగుదేశంపార్టీ కూటమి అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ తిరుగుబాటు అభ్యర్థిగా ఇంటూరు రాజేష్ నామినేషన్లు వేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ ముగ్గురు నాయకులు ఒకేరంగంలో వ్యాపారంలో కోట్ల రూపాయలు సంపాదించిన వారే. ఇప్పటికే కనిగిరి శాసనసభ్యుడిగా ఉన్న బుర్రా మధుసూదన్ యాదవ్ ఇప్పుడు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. మధుసూదన్ యాదవ్ సుమారు 25 ఏళ్ళగా అమృత షెల్టర్స్ పేరట భవన నిర్మాణ కంపెనీని బెంగళూరు, హైదరాబాదులో నడుపుతున్నారు. స్థిరాస్తిని కోనుగోలు చేసి వాటిలో అపార్ట్మెంట్లని నిర్మించడం అమృత షెల్టర్ కంపెనీ ప్రధాన యాపకం. ఆ మధ్య ఆయన గ్రానైట్ మైనింగ్ పరిశ్రమలో కూడా అడుగు పెట్టాడు. ఇక తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కూడా గత పదేళ్ళగా స్థిరాస్తి వ్యాపార రంగంలో ఎదిగి వచ్చినవారే. కోట్ల రూపాయలు సంపాదించిన వ్యక్తి. నాగేశ్వరరావు దాయాది అయినా ఇంటూరు రాజేష్ తెలుగుదేశం పార్టీపై తిరుగుబాటు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగనున్నారు. మాజీ శాసనసభ్యుడు డాక్టర్ దివి శివరాం రాజేష్‌కి మద్దతుగా ప్రచార రంగంలోకి దిగారు. దివి శివరాంతో కలిసి రాజేష్ ఆదివారం ఉలవపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనం పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉలవపాడు లో ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ జరిపారు. రాజేష్ సైతం స్థిరాస్తి వ్యాపారంతో రెండు చేతులా ఆర్జించినవారే. నాగేశ్వరరావు, రాజేష్‌ల వ్యాపార క్షేత్రం హైదరాబాద్ నగరమే. ఒకే వ్యాపార రంగంలో ఎదిగి వచ్చిన ముగ్గురు వ్యక్తులు కందుకూరు ఎన్నికల బరిని గెలుచు కోవడానికి రంగంలోకి దిగడమే విశేషం.

సార్వత్రిక సంగ్రామం

నివాస ప్రాంతంలోనే కాలనీలు కట్టిస్తా..

ప్రజాశక్తి-కావలి

తెలుగు దేశం పార్టీ అధికారం లోకి రాగానే పేదలు నివాసం ఉండే ప్రాంతాల్లోనే కాలనీలు నిర్మించి ఇస్తామని టిడిపి కూటమి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ప్రజలకు హామీనిచ్చారు. ఆదివారం కావలి పట్టణంలోని 36వ వార్డులో టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలు, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్కరికీ అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు రావాలసిన అవసరం ఉందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. స్కూల్‌కి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు అందిస్తారని, ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు ఆర్థిక సాయం ఇస్తారని, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, 18యేళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1,500 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ.4 వేల పింఛను ఇస్తామన్నారు. పెంచిన పింఛన్లను ఏప్రిల్ నుంచి పరిశీలించి జూన్‌లో పెంచిన పింఛన్లను అందజేస్తామన్నారు. జగన్ రెడ్డి గత ఎన్నికల్లో కోడి కత్తి డ్రామా ఆడారని, ఇప్పుడు రాయితో కొట్టారని డ్రామా ఆడుతున్నారన్నారు. గత ఐదేళ్లుగా వైసిపి అరాచకాలు శృతి మించాయన్నారు. కావలి ఎంఎల్ఎ అరాచకాలకు అడ్డూఅదుపు లేకుండా పోయిందన్నారు. గ్రావెల్, ఇసుక, మట్టి అన్నీ దోపిడీ చేశారని, ప్రశ్నించిన వారిపై దాడులు చేశారని తెలిపారు. సచివాలయంలో ఎంఎల్ఎనే మద్యం దాచిపెట్టి తనిఖీలకు వస్తున్నారని తెలిసి టిడిపి వాళ్లు దాచారని మభ్యపెట్టే మాటలు చెబుతున్నారన్నారు. తప్పు చేస్తే సిగ్గు పడేవాళ్లను చూశామని, తల దించుకునే వాళ్లనూ చూసామని కానీ ఇలాంటి దుర్మార్గులను చూడలేదన్నారు. 2014లో తన నకిలీ మద్యంతో ఆరుమంది ప్రాణాలను బలిగొన్న ఎంఎల్ఎ అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. నకిలీ మద్యం సరఫరా చేసే ఎంఎల్ఎను అరెస్ట్ చేయాలన్నారు. అరాచక ఎంఎల్ఎను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కావలి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇచ్చి భారీ మెజారిటీ తో ఎమ్మెల్యే గా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, మలిశెట్టి వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీనివాసులు, తాతా వెంకటేశ్వర్లు, పోట్లూరి జయలక్ష్మి, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, మన్నేపల్లి రిషికేష్, పవన్, నాయకులు వింత రంగారెడ్డి, పూనూరు మాధవి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న కావ్య క్రిష్ణారెడ్డి

సచివాలయంలో మద్యం సీసాలు

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని బుడమ గుంట సచివాలయంలో అక్రమంగా మద్యం నిల్వ చేస్తున్నారని ఎన్నికల కమిషన్‌కు చెందిన 'సి' విజిల్ యాప్‌లో స్థానికులు చేసిన ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎలక్షన్ టాస్క్ ఫోర్స్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ సదరు సచివాలయంపై దాడి చేసి, తాళం పగులకొట్టి, తనిఖీ చేయగా లేబళ్లు, ట్యాగ్‌లు 43మద్యం సీసాలు ఉండడాన్ని అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాటితో పాటు 8 బస్తాల ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యం కూడా సచివాలయంలో ఉన్నాయని, స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి మెంతెం శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. కాగా ఈ విషయమై వైసిపి నాయకులు స్పందించి, సదరు మద్యం, బియ్యం బస్తాలు ఎన్.డి.ఎ. కూటమి అభ్యర్థి కావ్యా క్రిష్ణారెడ్డి సచివాలయంలో మద్యం నిల్వ చేశాడని ఆరోపిస్తూ సెబ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. కావాలని తమ పార్టీపై బురద జల్లాలని టిడిపి నాయకులు ముందుగా ఫిర్యాదు చేశారని ఆరోపించారు.

పట్టుబడిన మద్యం సీసాలు, పిడిఎఫ్ బియ్యం బస్తాలు

టిడిపి బిఫామ్ అందుకున్న 'కాకర్ల'

ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థిగా కాకర్ల సురేష్ తెలుగుదేశం బీఫారం అందుకున్నారు. అమరావతిలోని వెలగపూడి ప్రాంతీయ టిడిపి కార్యాలయంలో నెల్లూరు ఉమ్మడి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థులతో కలిసి బీ ఫారం అందుకున్నారు. అధికార పక్షం విఫలమైన అంశాలను ఎండగట్టి పక్కా ప్రణాళికతో సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతి ఒక్కరూ విజయం సాధించాలని ఈ సందర్భంగా నారా చంద్రబాబు తెలియజేశారు. బీఫారం అందుకున్న వారిలో ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు టౌన్ ఎంఎల్ఎ అభ్యర్థి పొంగూరు నారాయణ, కావలి అభ్యర్థి దగుమాటి కావ్య క్రిష్ణారెడ్డి, నెల్లూరు రూరల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కందుకూరు అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పలుచోట్ల టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-కావలి

కావలి 7వ వార్డులో ఆదివారం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి కుమార్తె దగుమాటి సంహిత ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటింటిని పలకరిస్తూ తన తండ్రిని ఎంఎల్ఎగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపిగా భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. ఆమెవెంట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని ముస్తాపురం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు పాతపాటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి మండల అధ్యక్షురాలు మునగపాటి సునీత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి చంద్రబాబు అమలు చేసే ఆరు పథకాల గురించి ప్రజలకు వివరించారు. మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో ఓటువేసి టిడిపి ఆత్మకూరు ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలిపించాలని ఆమె కోరారు. టిడిపి నాయకులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ముస్తాపురం గ్రామంలో టిడిపి కంచుకోట అని అన్నారు. ఆనం హయంలోనే గ్రామం అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో నాయకులు మునగపాటి సుబ్బరాజు, శివారెడ్డి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి కూటమి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని, ఆనం కుమార్తె ఆనం కైవల్యారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని 8, 9 వార్డులలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికలలో ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ఆత్మకూరు శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆమెవెంట పులిమి శైలజా రెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లిలో ఆత్మకూరు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి తరపున ఆయన కుమార్తె కైవల్యా రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంఎల్ఎ అభ్యర్థిగా ఆనం రామనారాయణ రెడ్డిని, నెల్లూరు ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోటీలో ఉన్నారని వారికి ఓటు వేసి గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి, పరిశ్రమలు, యువతకు ఉద్యోగాలు రావాలన్నా టిడిపిని గెలిపించాలన్నారు. ఆమెవెంట టిడిపి మండలాధ్యక్షులు జనార్ధన్ నాయుడు, మాజీ సర్పంచ్ శాఖమూరి నారాయణ పాల్గొన్నారు.

మర్రిపాడులో కైవల్యారెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి నందవరం గ్రామాలలో ఎంఎస్‌పి మండల ఇన్‌ఛార్జి నల్లిపోగు అంకయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎన్‌డిఎ కూటమికి మద్దతుగా ఎంఆర్‌పిఎస్ ఆత్మకూరు నియోజకవర్గ బిట్-1 కోఆర్డినేటర్ బొద్దుకూరి మహేష్ మాదిగ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎస్‌సి వర్గీకరణకు అండగా నిలిచిన ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపే తమ లక్ష్యమని, ఆత్మకూరు నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్ది సేవాభావం కలిగిన ఆనం రామనారాయణరెడ్డి లాంటి గొప్ప వ్యక్తిని గెలిపించుకునే భాద్యత ప్రతి మాదిగ బిడ్డపై ఉందన్నారు. అదేవిధంగా ఎస్‌సి వర్గీకరణ జరగడానికి మద్దతు తెలిపిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు మాదిగలు చేయూతనివ్వడం చాలా అవసరమన్నారు. ఎస్‌సి వర్గీకరణ పట్టని జగన్‌మోహన్ రెడ్డికి మాదిగల్ని ఓటు అడిగే హక్కు లేదన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయంలో మద్యం..

ఎంఎల్ఎ అరాచకాలకు పరాకాష్ట

ప్రజాశక్తి-కావలి

సచివాలయంలోనే మద్యం నిల్వ చేయడం, పంపిణీ చేయడం ఎంఎల్ఎ అరాచకాలకు పరాకాష్ట అని టిడిపి కూటమి నాయకులు ధ్వజమెత్తారు. కావలి పట్టణంలోని 17వ వార్డు బుడంగుంట సచివాలయంలో 43 మద్యం బాటిళ్లు దొరకడంపై కావలి టిడిపి కార్యాలయంలో వారు ఆదివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, జనసేన పట్టణ కార్యదర్శి పొబ్బా సాయివిఠల్, బిజెపి నాయకులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, డాక్టర్ ఏగూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డిలపై ఎలాంటి కేసులు లేవన్నారు. కానీ వైసిపి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, వైసిపి ఎంపి అభ్యర్థులపై పలు క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. 420 కేసు కూడా ప్రతాప్ రెడ్డిపై ఉందని గుర్తు చేశారు. నాశిరకం మద్యం కేసులో ఆయన ముద్దాయని తెలిపారు. నిజాయితీ పరుడు అయిన కావ్య క్రిష్ణారెడ్డిపై అవాకులు, చవాకులు మానాలన్నారు. ఎన్నికల అఫిడవిట్‌లోనే ఎవరు క్రిమినల్, అనేది పొందుపొరచడం జరిగిందన్నారు. కావ్య క్రిష్ణారెడ్డి నిర్వహిస్తున్న ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. 43మద్యం బాటిళ్లు సచివాలయంలోనే దొరకడం దారుణమన్నారు. ఒక సచివాలయం తాళాలు ఎవరి దగ్గర ఉండాలి.. స్థానిక రేషన్ డీలర్, వైసిపి నేత వద్ద సచివాలయం తాళాలు ఎందుకు ఉంటాయి.. అసలు సచివాలయంలో మద్యం పెట్టడం ఏమిటీ.. అక్కడ నుండి పంపిణీ చేయడం ఏమిటీ అని ప్రశ్నించారు. సచివాలయం తాళాలు అడ్మిన్ దగ్గర ఉండాలి కానీ, రేషన్ డీలర్ దగ్గర ఉండటం ఏమిటీ.. కర్ణాటక ఇతర ప్రాంతాల నుండి ఎంఎల్ఎ మద్యం తెచ్చి డంప్ చేయిస్తున్నారన్నారు. 2014లో నాశిరకం మద్యం పంపిణీ చేసిన ఎంఎల్ఎపై 420 కేసు ఉన్నది నిజం కాదంటారా అన్నారు. టిడిపి నేతలు సివిజిల్ ద్వారా ఫిర్యాదు చేస్తే మద్యం, రేషన్ బియ్యం పట్టుబడటం జరిగిందన్నారు. సచివాలయాలు ప్రజల కోసమా.. లేక వైసిపి నేతల కోసమా.. అని ప్రశ్నించారు. ఓడిపోతున్నామన్న భయంతో ఎంఎల్ఎ ఏమీ మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదన్నారు. ఆయన అధికారులకు ఫోన్ చేస్తే అధికారులు వచ్చారని మాట్లాడుతున్నారని, ఏ ఫిర్యాదు అయినా సివిజిల్ యాప్ ద్వారా మాత్రమే స్వీకరిస్తారని ఎంఎల్ఎకు తెలియకపోవడం దారుణమన్నారు. ఓటమిని స్వీకరించలేక కావ్య క్రిష్ణారెడ్డి అనగానే వైసిపి నేతలు భయపడుతున్నారన్నారు. నాడు నకిలీ మద్యం కేసు నేడు సచివాలయాల ద్వారా పంపిణీ చేస్తున్నారన్నారు. ఆయన మోసాన్ని, దోపిడీని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ వ్యవహారంలో సచివాలయ సిబ్బంది మొత్తాన్ని సస్పెండ్ చెయ్యాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దావులూరి దేవకుమార్, పులిమి విజయ్ భాస్కర్ రెడ్డి, బాల వెంకయ్య, మోహన్ క్రిష్ణారెడ్డి, గోపి, శేషారెడ్డి, జనిగర్ల మనోహర్, దాసరి రవి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కూటమి నాయకులు

కందుకూరులో కుదరని సయోధ్య..!

- నాగేశ్వరరావుకు బీ-ఫారం అందించిన బాబు
- జిల్లా నేతలకు బాబు భరోసా
- వెంకటగిరిలో అభ్యర్థి మార్పు

టిడిపి అభ్యర్థులు ఆపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బి-పామ్‌లు అందించారు. ఆదివారం ఉదయం తాడేపల్లిలోని ఆపార్టీ ప్రధాన కార్యాలయంలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు బి-పామ్ అందించారు. కందుకూరు నియోజకవర్గంలో ఇంటూరి సోదరుల మధ్య సయోధ్య కుదర్చడానికి బాబు చేసిన ప్రయత్నాలు ఫలించంలేదు ఇంటూరు రాజేష్ తనకు టికెట్ ఇవ్వాలని చివరి వరకు డిమాండ్ పెట్టారు. కొందరు నేతలకు ఆయనకు మద్దతుగా నిలిచినా చివరికి ఇంటూరు నాగేశ్వరావుకే బి-ఫామ్ అందించారు. ఇక్కడ సయోధ్య కుదరకపోవడంతో ఏం జరుగుతుందోనని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపిలో అసమ్మతి కొనసాగుతోంది. కొత్త అభ్యర్థులకు టికెట్లు కేటాయించండంతో ఆపార్టీలో నేతల మధ్య ప్రచ్ఛన్నయుద్ధం సాగుతోంది. కందుకూరు, కావలి, ఉదయగిరి, కోవూరుతోపాటు ఉమ్మడి జిల్లాలోని వెంకటగిరి, సూళ్లూరుపేటలో కొత్త అభ్యర్థులకు టికెట్ కేటాయించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో మొత్తం పది స్థానాలుంటే అందులో ఆరు స్థానాల్లో కొత్తవారికి అవకాశం కల్పించి ఆపార్టీ ప్రయోగాలు చేసింది. ఉదయగిరి, కావలిలో చంద్రబాబు నాయుడు జోక్యంతో వివాదం సర్దుమణిగింది. కందుకూరు నియోజక వర్గంలో టిడిపిలో విభేదాలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. ఇంటూరు నాగేశ్వరరావు అక్కడ పనిచేస్తుండగా పార్టీ ఆయనకు అవకాశం కల్పించింది. ఇంటూరు రాజేష్ వేరుకుంపటి పెట్టుకున్నారు. తనకు టికెట్ ఇవ్వాలంటూ పార్టీ నేతలపై ఒత్తిడి తీసుకొచ్చారు. దీనిని మాజీ ఎంఎల్ఎ దివి శివరామ్ మద్దతు పలికారు. రాజేష్‌కే తాను మద్దతు ప్రకటిస్తానని ప్రకటించారు. ఈ నేపథ్యంలో అభ్యర్థి మారతారని కొంత ప్రచారం సాగింది.

అభ్యర్థులకు బిఫారం అందజేస్తున్న చంద్రబాబునాయుడు

ఆదివారం ఉదయం ఇంటూరు నాగేశ్వరరావుని పిలిచి చంద్రబాబునాయుడు బి- ఫాం అందించారు. ఇదే సమయంలో ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అక్కడే ఉండడంతో సర్దుబాటు చేయాలని చెప్పినట్లు తెలిసింది. మరో వైపు రాజేష్ నామినేషన్ వేయడానికి సిద్ధపడుతున్నట్లు తెలిసింది. వేమిరెడ్డి రాయబారాలు నడిపి సర్దుబాటు చేస్తారని పార్టీ నేతలంటున్నారు. నెల్లూరు సిటీ పి. నారాయణ, సర్వేపల్లి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఉదయగిరి కాకర్ల సురేష్, కావలి కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు రూరల్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలకు బీ- పామ్ అందించారు. ఆత్మకూరు ఆనం రామనారాయణరెడ్డి బి-పామ్ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తీసికొచ్చినట్లు తెలిసింది. ఉమ్మడి జిల్లాలోని వెంకటగిరి టికెట్ అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంది. కురుగొండ్ల రామకృష్ణ కుమార్తె సాయి లక్ష్మీ అభ్యర్థిగా తొలుత ప్రకటించారు. ఆమె ప్రచారం చేసుకున్నారు. ఆదివారం ఉదయం కురుగొండ్ల రామకృష్ణకు పిలిచి బి-పామ్ అందించారు. ఇది జిల్లా రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అభ్యర్థులకు పిలుపునిచ్చారు.

పలుచోట్ల వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాష్ట్రంలో ఇప్పటి వరకు పాలించిన ఏ ప్రభుత్వం గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని అమలు చేయలేదని, వైసిపి ప్రభుత్వంలో గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత మన అందరి పేదల ప్రభుత్వానిదేనని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా ఎంపి విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు శాసనసభ్యునిగా మళ్లీ విక్రమ్ రెడ్డిని గెలిపించాలంటూ విజ్ఞప్తి చేస్తూ కరపత్రాలను పింఛీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉడత పుల్లయ్య యాదవ్, వార్డ్ సభ్యులు కృష్ణం హజరత్ బాబు, వంగవరుగు రామోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, గువ్వల బాలయ్య, సత్తు వెంకటేశ్వర్లు, వేలూరు పెంచలయ్య, వంగవరుగు శివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని చిలకలమర్రి, యాకర్లపాడు, ఎగువపల్లి, గుడిగుంట గ్రామాలలో ఆదివారం ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మేకపాటి విక్రమ్ రెడ్డికి హారతులు పట్టారు. కార్యక్రమంలో మండల సచివాలయ కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సంపూర్ణమ్మ, వైసిపి నాయకులు, ఎంపిటిసిలు, సర్పంచులు, గృహ సారథులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సంగం లోని సాయినగర్‌లో వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డి లను గెలిపించాలని కోరారు. నాయకులు పోలిశెట్టి ఆంజనేయులు, చిరివెళ్ల వేణు, అనుమాలశెట్టి రామారావు, సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ రవీంద్రబాబు, రాంబాబు, జహంగీర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థిగా మేకపాటి విక్రమ్ రెడ్డిని, నెల్లూరు ఎంపి అభ్యర్థిగా వేణుంబాక విజయసాయి రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని 4వ వార్డులో వైసిపి నాయకులు ప్రచారం నిర్వహించారు. మాజీ జెడ్‌పిటిసి, వైసిపి నాయకులు, ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు జె.సి.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ చిల్లూరు అదిశేషయ్య ఇంటింటి తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. వైస్‌చైర్మన్ కోడూరు శ్రావణ్ కుమార్, యువ నాయకులు నోటి వినయ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు పొడమేకల పెంచలయ్య, మహబూబ్ బాషా, శివ కోటారెడ్డి, వైసిపి నాయకులు పునూరు రమేష్ రెడ్డి, కేత రవి, బ్రహ్మారెడ్డి, ఖాదర్ బాషా, సుబ్బారెడ్డి, పుల్లయ్య, తోడేటి మణి, కొండా వెంకటేశ్వర్లు, జమీర్, కలామ్, వెంగళ్ రెడ్డి, అబ్దుల్లా, వినోద్, ఖాజావలీ, బాబు, రఫీ, నజీర్, మీరా మొహిద్దీన్, అనీల్, మల్లెం కొండయ్య మరియు పట్టణ వైసిపి ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని 26వ వార్డులో ఆదివారం ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస్ కిరణ్ నాయకులు కృష్ణారెడ్డి, మల్లి తదితరులు పాల్గొని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి సన్మానం చేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం 26వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మూడోసారి హ్యాట్రిక్ ఎంఎల్ఎగా పోటీ చేస్తున్న తనను గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని జగనన్న చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు అవ్వాలంటే తప్పనిసరిగా ప్రజలందరూ వైసిపికి మద్దతు తెలియజేయాలని కోరారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : సిఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పాలనకు ప్రజాశీర్వాదమే మరింత బలం చేకూరుస్తుందని వైసిపి నాయకులు అన్నారు. మండలం లోని విరువూరు పంచాయతీ పరిధిలోని పాపన్న గారిపల్లె, కోటవద్దిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొండాపురం : మీ కుటుంబాలలో మేలు జరిగితేనే ఓటేయండి అని ఉదయగిరి వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సాయిపేట పంచాయతీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ చిమ్మిలి రవీంద్ర, గొడవలు సొసైటీ అధ్యక్షుడు కర్తం శ్రీనివాసులురెడ్డి, జెడ్‌పిటిసి ఎల్లావు వెంకట్రావు, ఎంపిటిసిలు గోవిందమ్మ, కోనేటి మహేశ్వరి, యు.నరసింహులు, నవీన్, సోమినేని రాజేంద్రప్రసాద్, ఉన్నం రోశయ్య, ఉన్నం వెంకటేశ్వర్లు, భాషా, మాలకొండయ్య, మేడం బలరాం రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఇండియా ఫోరమ్ అభ్యర్థి నామినేషన్

ప్రజాశక్తి-ఉదయగిరి

సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ఇండియా ఫోరం కాంగ్రెస్ అభ్యర్థి సోము అనీల్‌కుమార్ రెడ్డి నామినేషన్ వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి అభివృద్ధి కోసం విద్య ఆరోగ్యం నిరుద్యోగం వలసలు నివారణకు నియోజవర్గ ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీచేస్తున్నాని నియోజవర్గ ప్రజలు కాంగ్రెస్, సిపిఎం ఉమ్మడి పార్టీ కార్యకర్తలు నాయకులు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని నామినేషన్‌ను విజయవంతం చేయాలని కోరారు.

టిడిపి అభ్యర్థి 'కాకర్ల' నామినేషన్

ప్రజాశక్తి-ఉదయగిరి

మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజక వర్గాన్ని సిరుల గిరిగా ప్రగతి పథంలో నిలిపేందుకు, ఉద్యోగ అవకాశాలను కల్పించి వలసలను నివారించి ప్రజాహిత పాలన అందించేందుకు సోమవారం ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నానని, నియోజకవర్గంలోని ప్రతిఒక్కరూ పాల్గొని నామినేషన్ ప్రక్రియను విజయవంతం చేయాలని కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. పురిటి గడ్డపై మమకారంతో ఎల్లలు దాటి భరతమాత వడికి చేరి మెట్టప్రాంత రుణం తీర్చుకునేందుకై గత రెండు సంవత్సరాలుగా 16 రకాల పథకాలతో ప్రజాసంక్షేమాన్ని కోరుకుంటూ ప్రజాసేవ ప్రేమావధిగా రాజకీయ రణరంగంలో శంఖారావం పూరించి ఎన్నికల యుద్ధభేరికి సిద్ధమైన తనను ఉదయగిరి ప్రజానీకం తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆశీర్వదించాలని కోరారు. 22న సోమవారం ఉదయం 8 గంటలకు వింజమూరు తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి వింజమూరు దుత్తలూరు మీదుగా మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు ఉదయగిరిలోని తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి నామినేషన్

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గం నుంచి స్వతంత్ర ఎంఎల్ఎ అభ్యర్థిగా పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సోమవారం ఉదయం 10 గంటల 40 నిమిషాలకు నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం ఉదయం కావలి పట్టణంలోని కలుగోళ్ళమ్మ గుడిలో పూజలు నిర్వహించి, అనంతరం ఆర్‌టిసి బస్టాండ్ నుంచి ర్యాలీగా బయల్దేరి ఉదయం 10:40 నిమిషాలకు ఆర్‌డిఓ కార్యాలయంలో స్వతంత్ర ఎంఎల్ఎ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు పసుపులేటి సుధాకర్ తెలిపారు.

మాట్లాతున్న పసుపులేటి సుధాకర్

జనసేనలో కోవర్టులు

ప్రజాశక్తి-అనంతసాగరం

జనసేన పార్టీ ముసుగులో టిడిపి, బిజెపి కోవర్టులు ఉన్నారని, వీరికి తోడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ ఒక పెద్ద నాయకుడికి బినామీగా ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీని భరత్ రవి నాశనం చేశారని మండల వైసిపి నాయకులు షేక్ మహబూబ్ బాషా మండిపడ్డారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో జనసేన పార్టీ ఖాళీ కావడానికి కారణం ఈ ఇద్దరు వ్యక్తులేనని ఆయన అన్నారు. రాజకీయంగా ఎదుటివారిని ఎదగనివ్వరని, పార్టీ అధిష్టానానికి తెలిపిన ఎలాంటి స్పందన లేకపోవడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరానని ఆయన వివరించారు.

వాగులో మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

బీరాపేరు వాగులో మృతదేహం లభ్యమైన ఘటన ఆదివారం ఎఎస్‌పేటలో చోటుచేసుకుంది. వివరాల మేరకు.. కర్నూలుకు చెందిన పర్వీన్ (45) అనే మతిస్థిమితం లేని మహిళకు ఆమె కొడుకులు బంధువులు ఎఎస్‌పేట దర్గాకు తీసుకువచ్చారు. పర్వీన్ మతిస్థిమితం లేక గత రెండు రోజుల నుండి ఎటో వెళ్లిపోవడంతో కొడుకులు బంధువులు గాలింపు చేపట్టారు. ఆదివారం మధ్యాహ్నం స్థానిక బీరాపేరు వాగులో ఓ మృతదేహం లభ్యమవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు దర్గాలో మైక్ ద్వారా తెలియబరచగా గత రెండు రోజుల నుండి వెతుకుతున్న చిన్న కొడుకు అన్వర్ భాషా బంధువులు మృతదేహాన్ని చూసి తన తల్లిగా గుర్తించారు. సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించిన ఎస్ఐ ప్రసాద్ రెడ్డి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.

యువతకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి-మర్రిపాడు

వైసిపిలో యువతకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తారని, పార్టీలో యువత చేరి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ఆదివారం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో అనంతసాగరం మండలం మంచాలపల్లికి చెందిన 120మంది యువకులు వైసిపి నాయకులు ఊరిబిండి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంఎల్ఏ మేకపాటి సమక్షంలో పార్టీలో చేరడంతో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఎంఎల్ఏ మేకపాటి వారికి సూచించారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చిలకపాడు, శెట్టి సముద్రం గ్రామాల నుండి వైసిపి యువకులు బొర్రా వెంకటసుబ్బారెడ్డి, సాయి పవన్, రాజు రంజిత్, జశ్వంత్, యోగేష్, శ్రీను, నాగార్జున, అశోక్ బాబు నగేష్, శ్రీహరి, మధు రమేష్ జనసేన, క్రిస్టిపాటి మధుసూదన్ రెడ్డి, బొర్రా సుబ్బారెడ్డి, జివి రమణారెడ్డి, రాజాల రమణారెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు ఆనం నివాసంలో టిడిపిలో చేరారు. వీరికి టిడిపి ఆత్మకూరు నియోజకవర్గం ఎంఎల్ఏ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

నూతన దంపతులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-ఉదయగిరి

మేకపాటి కుటుంబ సభ్యులు, మాజీ ఎంపీ రాజమోహన్ రెడ్డి, ఎంఎల్ఏ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం మండల పరిధిలోని బండగాని పల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో వైసిపి నాయకులు బసిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు రఘునాథ్ రెడ్డి, మాధురి నూతన వివాహ వేడుకలు కొత్తపల్లి జరుగు వివాహానికి వారు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపిపి మూలే పద్మజా వినయ్ రెడ్డి, మాజీ సర్పంచ్ మూలే సుబ్బారెడ్డి చింతంరెడ్డి సుబ్బారెడ్డి, మండల నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టిడిపికి ఇప్పుడే దళితులు గుర్తొచ్చారా..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గత టిడిపి పాలనలో ఎస్‌సి ఎస్‌టి మైనార్టీలకు పట్టించుకోని టిడిపి వారికి ఎన్నికల రావడంతో ఇప్పుడు గుర్తొచ్చారా అని వైసిపి నాయకులు ప్రశ్నించారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. టిడిపి నాయకుడిగా చెప్పుకునే గూటూరు మురళి కన్నబాబు వైసిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డికి వెళ్లే విక్రమ్‌రెడ్డికి దళితులు అంటే గౌరవం లేదని వ్యాఖ్యానించడంపై తీవ్రంగా ఖండించారు. మండల రూరల్ జెసిఎస్ కన్వీనర్ రాజేంద్రనాయుడు జెడ్‌పిటిసి లక్ష్మీ ప్రసన్న, సొసైటీ అధ్యక్షులు సాన వేణుగోపాల్ రెడ్డి, బట్టేపాడు సొసైటీ చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి పలువురు నాయకులతో కలిసి మాట్లాడారు. మేకపాటి గౌతమ్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి పాలనలో ఏనాడు దళితులను అగౌరవ పరచలేదని మేకపాటి కుటుంబం వారిని ఆదరించడం తోపాటు రాజకీయంగా మెరుగైన అవకాశాలు కల్పించిన చరిత్ర వాళ్లదేనన్నారు. ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ విషయమే ఇందుకు నిదర్శనమన్నారు. మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి ని దోషిగా పేర్కొంటూ ఆయనపై కేసు పెట్టేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. ఆమె టిడిపికి అమ్ముడుపోయి రాజమోహన్ రెడ్డిని నిందించడం సరికాదన్నారు. కన్నబాబు అభివృద్ధి గురించి మాట్లాడుతూ తాను టిడిపి ఇన్‌ఛార్జిగా రూ.100 కోట్లతో అభివృద్ధి చేశానని చెబుతున్నారన్నారు. గతంలో అభివృద్ధి చేసివుంటే ఉంటే 2019లో టిడిపి ఆయనకు టికెట్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నంచారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు ప్రమీల, మహిమ లూరు సర్పంచి చంద్రశేఖర్, ఎంపిటిసి పెంచలరావు, నువ్వూరుపాడు శ్రీనివాసులు రెడ్డి తదితరులున్నారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

మద్యం పట్టివేత

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని కాంచెరువు గ్రామం బిసి కాలనీలో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి మద్యాన్ని పట్టుకున్నారు. ఎస్ఐ కె.తిరుపతయ్య తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం రాత్రి కాంచెరువు గ్రామానికి వెళ్లి దాడులు నిర్వహించగా గ్రామానికి చెందిన మట్ల వెంకట్రావ్ బెల్ట్‌షాపును అక్రమంగా నిర్వహిస్తున్నాడని తేలింది. ఈ మేరకు పోలీసులు 12మద్యం సీసాలతో పాటు నిర్వాహకుడు వెంకట్రావును అదుపులోకి తీసుకున్నట్లు తెలియజేశారు.

ఆదర్శపాఠశాలలో ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-కలిగిరి : స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు 145మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 124మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.శ్రీను తెలియజేశారు. ఈ పరీక్ష కేంద్రాన్ని రాష్ట్ర మోడల్ స్కూల్ అధికారి ఎం.శరత్ బాబు, కావలి డిప్యూటీ డి.ఇ.ఒ. రఘురామయ్య సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రవేశ పరీక్షకు ఫలితాలు 29వ తేదీ విడుదల చేస్తామని ప్రిన్సిపాల్ అన్నారు.

కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి-మర్రిపాడు : సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండలంలోని కేతిగుంట, భీమవరం, రామానాయుడుపల్లి, ఏపిలిగుంట గ్రామాలలో కేంద్ర బలగాలతో ఎస్ఐ విశ్వనాథ్‌రెడ్డి కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ఓటర్లను చైతన్య వంతులను చేసేందుకు కవాతు నిర్వహించారు. ప్రజల్లో భయాందోళన పోగొట్టి ఓటర్లు తమ ఓటును వినియోగించుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరుగడానికి మండలప్రజలు సహకరించాలని కోరారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : మేలో జరగబోతున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని చలంచర్ల, సిరిపురం, పంచాయతీల్లో ఆదివారం రూరల్ సిఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పారా మిలటరీ దళాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్‌పి, కావలి డిఎస్‌పి ఆదేశాల మేరకు గ్రామాల్లో ఎలాంటి లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెమ్ లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా బిఎస్ఎఫ్ పారా మిలటరీ బలగాలతో చలంచర్ల, సిరిపురం, పంచాయతీల్లో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. మండల పరిధిలోని కొన్ని కొన్ని సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఆ గ్రామాల్లో గత నెల రోజుల నుండి కూడా ఈ కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మేకపాటి ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో ఆదివారం మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్‌రెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన మౌజన్లు, ఇమామ్‌లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ నందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మైనారిటీల అభ్యున్నతి కోసం రిజర్వేషన్లు సైతం అందచేశారని వివరించారు. ఆయన తదనంతరం మైనారిటీల అభ్యున్నతి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే జరిగింద న్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు టిడిపి ప్రభుత్వ హయాంలో మైనారిటీలకు ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. 2014 కూటమితో వచ్చి అబద్ధపు హామీలు ఇచ్చి ఒక్కటి అమలు చేయని విషయాన్ని గమనించాలన్నారు. 2024 ఎన్నికల్లో మళ్లీ కూటమిగా వస్తున్నారని, ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్నో హామీలు ఇస్తున్నారని, ఇలాంటి వారిని నమ్మొద్దన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలన్నింటినీ ఒక్క సంతకంతో నిలిపి వేయగలిగే తెలివి తేటలు వారందరికీ ఉన్నాయని, సంక్షేమం ఆగిపోతే ప్రజలు ఇబ్బందులు వడుతారని, ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రలోభాలకు గురిచేసి నాయకులను తమ వైపు తిప్పుకుంటున్నా ప్రజలందరూ వైసిపి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, మీరందరూ తమవెంట నడిచేందుకు సిద్ధంగా ఉండాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి మౌలాలి పాల్గొన్నారు.

దళితులపై 'మేకపాటి'కి గౌరవం లేదు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్‌రెడ్డికి దళితులపై గౌరవం లేదని, టిడిపి రాష్ట్ర గూటూరు మురళి కన్నబాబు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కరటంపాడు ఆయన నివాసంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన మున్సిపల్ బస్టాండ్‌ను సొంత నిధులతో కట్టించారని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నాలుగున్నర కోట్లు ఎక్కడ ఖర్చు చేశారో.. చూపించగలరా అని ప్రశ్నించారు. ఎక్కడైనా రోడ్డు కావాలంటే తన సొంత నిధులతో రోడ్లు వేయిస్తానని అంటున్నారని, ఎక్కడ వేశారో చూపించాలన్నారు. సొంత నిధులతో రోడ్డు వేయాలంటే అలాంటి వాళ్లు 15 మంది కావాలని, రోడ్డు వేయించాలంటే వారి ఆస్తి చాలదన్నారు. ఆత్మకూరు ప్రజలు అడుక్కుతినే వారు కాదని, వారి సొంత నిధులు తమకు వద్దని, ప్రభుత్వం నిధులు తెచ్చే సత్తా మేకపాటి కుటుంబానికి లేదన్నారు. ప్రజలు కడుతున్న పన్నుల ద్వారా ఆత్మకూరుకు రావాల్సిన నిధులు తీసుకురావడంలో మేకపాటి ఎంఎల్ఏగా వైఫల్యం చెందాడన్నారు. ప్రజలకు ఏం చేశారని ఈరోజు వచ్చి ప్రజలను ఓట్లు అడుగుతున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆత్మకూరు అభివృద్ధి చెందాలంటే ఆనం రామ నారాయణరెడ్డి ఇలాంటి వ్యక్తి ఎంఎల్ఏగా రావాలని అందుకే వచ్చే ఎన్నికల్లో ఎంఎల్ఏగా ఆనం రామనారాయణ రెడ్డిని ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించుకోవాలని ప్రజలు పిలుపునిచ్చారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రస్తుతం ప్రభుత్వంలో సర్పంచ్ స్థాయి ప్రజాప్రతినిధులకు ఉన్న విలువను వారి ద్వారానే వివరించారు. ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మపై మాజీ ఎంపి కుల విమర్శలను తప్పుబట్టారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం వస్తుందని, ఆత్మకూరు సమీపంలోని ఎంఎస్ఎం ఈ పార్కులో భారీగా పరిశ్రమల స్థాపించి ఇబ్బంది ఉపాధి అవకాశం కల్పిస్తానని తెలిపారు. రేపటి నుండి ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం విజయం కోసం పూర్తిస్థాయిలో ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, కరటంపాడు సర్పంచి పూనుగుంట రేవతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

24న మంద కృష్ణమాదిగ రాక

ప్రజాశక్తి-కావలి

24వ తేదీన కావలికి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాది రానున్నారని ఎంఆర్‌పిఎస్ నాయకులు తెలిపారు. ఎస్‌సి వర్గీకరణ సాధన కోసం టిడిపి కూటమి అభ్యర్థుల గెలుపునకు ఆదివారం కావలి టౌన్ శాంతి నగర్ మినీ మాదిగ వాడలో ఎంఆర్‌పిఎస్ కావలి నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఎంఎస్‌పి నియోజక వర్గ ఇన్‌ఛార్జి అక్కిలగుంట ఏసు మాదిగ, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, నియోజకవర్గ కోఆర్డినేటర్ గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగలు పాల్గొని మాట్లాడారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎన్‌డిఎ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా 24న కావలి టౌన్‌లో ఎంఆర్‌పిఎస్ పార్లమెంట్ స్థాయి ఏడు నియోజకవర్గాలు సమావేశం జరుగుతుందన్నారు. ఈ పార్లమెంట్ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ హాజరు అవుతారని ఎస్‌సి వర్గీకరణ సాధన కోసం అండగా నిలిచిన ఎన్‌డిఎ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎంఆర్‌పిఎస్, మాదిగలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ఐమూరి మహేష్ మాదిగ, ఎంఎస్‌పి సీనియర్ నాయకులు ఏసుపోగు జయరాజ్ మాదిగ, చేవూరి కిరణ్ మాదిగ, చేవూరి వరప్రసాద్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు కర్రా మల్లికార్జున మాదిగ, ఏసుపోగు నవీన్ మాదిగ, టౌన్ అధ్యక్షులు మంద మహేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ఆహార పొట్లాలు వితరణ

ప్రజాశక్తి-కావలి

బెంగళూరు నివాసులు వృత్తి రీత్యా కెనడాలో నివాసం ఉంటున్న ప్రవాస భారతీయులు ఎమ్.ప్రియాంక - ఓంకార్ చెట్టి దంపతులు వారి కుమారుడు ఆరవ్‌శెట్టి మొదటి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర చికెన్ బిర్యానీ, స్వీట్స్ పండ్లు వితరణ చేయించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ వృత్తి రీత్యా విదేశాల్లో ఉంటున్న ఎమ్. ప్రియాంక-ఓంకార్‌శెట్టి వారి కుమారుడు ఆరవ్‌శెట్టి పుట్టిన రోజు సందర్భంగా తాము పుట్టిన గడ్డపై ఉన్న అభిమానం తో, సేవ చేయాలనే ఉద్దేశంతో నేడు తమ సంయుక్త సేవాసంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు మంచి రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వారి కుమారుడు ఆరవ్‌శెట్టికి హృదయ పూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామన్నారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-మర్రిపాడు : బ్రాహ్మణపల్లిలో మేకపాటి నివాసంలో ఆదివారం ఆత్మకూరు ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో ఎఎస్‌పేట మండలం గుడిపాడు గ్రామ పంచాయతీ నుండి టిడిపి, బిజెపి పార్టీలకు చెందిన పలువురు నాయకులు వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రలోభాలకు గురిచేసి పార్టీలోకి చేర్చుకోవడం లేదని, వారే ఇష్టపడి గతంలో ఉన్న పార్టీల విధానాలు నచ్చక వైసిపిలో చేరుతున్నారన్నారు.

విఎస్‌యు అధ్యాపకుడికి యువ ఆచార్య అవార్డు

ప్రజాశక్తి-వెంకటాచలం

విశాఖట్నం లోని ఆంధ్ర విశ్వవిద్యాలయం వై.వి.ఎస్ మూర్తి ఆడిటోరియంలో బ్రెనోవిజన్ సంస్థ ఆల్ ఇండియా లెవెల్ అవార్డు కార్యక్రమాన్ని భారత్ ఎడ్యుకేషన్ ఎక్సెన్స్ అవార్డు-2024 పేరుతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లాలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలోని సంఘ సంక్షేమ కృషి విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ బి. వెంకటసుబ్బారెడ్డికి బ్రైనో- విజన్ సంస్థ ద్వారా యువ ఆచార్య అవార్డును ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ చీఫ్ కో-ఆర్డినేటర్ బుద్ధ చంద్రశేఖర్, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి అవార్డు ప్రదానం చేశారు. గత 14 సంవత్సరాలుగా సంఘ సంక్షేమ కృషి విభాగం ద్వారా విద్యార్థులతో కమ్యూ నిటీ కార్యక్రమాలు చేయించడం, సామాజిక అంశాల పైన కరోనా సమయంలో ప్రజలకి అవగాహన కొన్ని సహాయక చర్యలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యలపై పరిశోధనా పత్రాలు సమర్పించడం పట్ల ఈ అవార్డును అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతను విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జనసేన జిల్లా జనరల్ సెక్రటరీ శ్రీ ప్రవిణ్, జిల్లా బీజేపీ-జనసేన సమన్వయకర్త శ్రీ కాంత్‌లు తమ అనుచరులతో కలిసి ఆదివారం రామమూర్తి నగర్ ఎంపి విజయసాయిరెడ్డి క్యాంపు కార్యాల చయంలో నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీ పర్వతరెడ్డి చంద్రశేఖర్, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్ సమక్షంలో పార్టీ చేరారు. వైఎస్ఆర్ సిపి నాయకులు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

టిడిపిలో కార్పొరేటర్ చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని తొమ్మిదవ డివిజన్ వైసిపి కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్ ఆదివారం చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో దామవరపు రాజశేఖర్ టిడిపి కండువా కప్పు కున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆయనకు పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు.

కసుమూరు దర్గాలో "కోసూరు" ప్రార్థనలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సర్వేపల్లి నియోజకవర్గం అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థి, మండలంలోని తోటపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కోసూరు నారాయణ గౌడ్ ఆదివారం కసుమూరు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వెంకటాచలం మండలం జనసేన నాయకుడు, ముస్లిం మైనార్టీ నేత షేక్ ఖాజా అహ్మాతుల్లా, మద్దినేటి శరత్ బాబు, మస్తాన్ మిత్రబృందం పూజల్లో పాల్గొన్నారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించాలని పూజలు చేశారు.

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గ పరిధిలోని కోవూరు మండలం పోతిరెడ్డి పాలెం గ్రామంనుంచి అధికార పార్టీకి చెందిన ముస్లిం మైనార్టీ నేతలు టీడీపీలోకి వలసలు నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయి. నెల్లూరులోని వీపీఆర్ గృహంలో ఆదివారం టీడీపీ నాయకులు తిరుమూరు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు ఎస్.కె సందాని బాషా సారధ్యంలో 50 కుటుంబాలకుపైగా అధికార పార్టీకి గుడ్ బై చెప్పి కోవూరు టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు ఎస్.కె సందాని బాషా మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలు.

మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

తమపై ఉన్న ప్రత్యేకమైన నమ్మకంతో అధికార పార్టీ నుంచి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని, వారందరికి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి సముచిత స్థానం కల్పిస్తానన్నారని తెలిపారు. ప్రస్తుతం పార్టీలో చేరిన వారు ప్రతి ఒక్కరినీ కలుపుకుని టీడీపీ విజయానికి కృషి చేస్తామన్నారు కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు యద్దలపూడి నాగరాజు, మాజీ సర్పంచ్ అంగిరేకుల కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపిటిసి తిరుమూరు రవీంద్రారెడ్డి, జీవి నాగరాజు, మాజీ కో ఆప్షన్ జహంగీర్ తదితరులు ఉన్నారు.

హామీలు అమలు చేయని చంద్రబాబు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల్లో 607 హా మీల్లో ఇచ్చి వాటిలో కనీసం 6 హామీ లను కూడా అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని వ్య వసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధ న్ విమర్శించారు. ఆదివారం మంత్రి మండలంలోని వరి గొండ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధ న్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు, మాజీ మంత్రి సోమిరెడ్డి చం ద్రమోహన్ రెడ్డిపై విమర్శలు సంధించారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగభృతి, రైతుల, మహిళల రుణమాఫీ అని ఆరువందల

ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి కాకాణి

హామీలు ఇచ్చి ఒక్క హామీని కూడా అమలు చేయలేదని మంత్రి తెలిపారు. వంద రోజులు అలోచించి రైతుల రుణ మాఫీ చేస్తానని చంద్రబాబు ఇచ్చిన హామీతో రైతులు ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాలుక మడత పెట్టి రైతులను దగా చేశారని మంత్రి కాకాణి విమర్శించారు. ఈ ఎన్నికల్లో కూడా సోమిరెడ్డికి భారీ మెజారిటీతో ఓటమి ఖాయమని మంత్రి పేర్కొన్నారు. తనకు హ్యాట్రిక్ విజయంతో 3వ సారి శాసనసభ్యునిగా చేసుకునేందుకు సర్వేపల్లి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.కార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, చిల్లకూరు సుధీర్ రెడ్డి, గూడూరు విష్ణుమోహన్ రెడ్డి, చిల్లకూరు ప్రవీణ్ రెడ్డి, కామిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లిపూడి సునీల్ రెడ్డి, ఒబ్బారెడ్డి సురేష్ రెడ్డి, కోట శేఖర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

విపిఆర్‌కు ఆత్మీయ అభినందన

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు పార్లమెంట్ స్థానం నుంచి ఎన్‌డీఏ ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సోమ వారం నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా ఆయన స్వగ్రామమైన అల్లూరు మండలం, ఇందుపూరు నుంచి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు విపిఆర్ నివాసానికి ఆదివారం వచ్చి అభినందనలు తెలిపారు. ఎన్నికలలో విజయం సాధిం చాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

వేమిరెడ్డిని కలిసిన ఇందుపూరు వాసులు

మారుమూల గ్రామంలో పుట్టి పారిశ్రామికవేత్తగా దేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించడం తమకెంతో గర్వకారణమన్నారు. వేమిరెడ్డి గెలుపు కోసం పార్టీలకు అతీతంగా ఇందుపూరుకు చెందిన యువకులు గ్రామగ్రామాన తిరిగి ప్రచారం చేస్తారని తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కలిసి అభినందనలు అందచేసిన వారిలో పవన్ శంకర్ రెడ్డి, గునపాటి ఫణికుమార్, ఎందేటి హరికృష్ణ, అంబటి రాజేంద్ర, దాసరి వెంకటేశ్వర్లు తదితరులున్నారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం స్వగ్రామం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని వారు కోరారు. దీనికి సమ్మతించిన వి.పి.ఆర్ సోమవారం నామినేషన్ అనంతరం సాయంత్రం 4 గంటలకు ఇందుపూరులో పర్యటించి గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయనున్నారు.

అభివృద్ధి చేశా ఆదరించండి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

గతంలో ఎన్నడూ లేని విధంగా నెల్లూరు అభివృద్ధికి తన భర్త నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి ప్రత్యేక మేనిఫెస్టో రూపొందిం చారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ తప్పక నెరవేరుస్తారని సునంద విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు సిటీ, 11వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ గోతం అరుణ, పార్టీ నాయకులు బాలకృష్ణలతో కలిసి ఎన్టీఆర్ నగర్ లో ఆదివారం ఇంటింటి ఎన్నికల

ప్రచారం చేస్తున్న దృశ్యం

ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లా తాళ్ళపూడి విజయసాయిరెడ్డి స్వగ్రామమన్నారు. సొంత జాల్లాకు సేవచేసుకునే అవకాశం రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. నెల్లూరు అభివృద్ధికి ఎంపిగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా ఖలీల్ అహ్మద్‌లకు ఓటువేసి గెలిపించాలని కోరారు. అంతకు ముందు స్థానిక కార్పొరేటర్ గోతం అరుణ మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ఏ ఇంటికెళ్లినా ప్రజలు చిరునవ్వుతో స్వాగతం పలుకుతు న్నారని, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నా యన్నారు. విజయసాయి రెడ్డి నెల్లూరు వాసి అని, ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించి ఈ ప్రాంతం అభివృద్ధికి కంకణం కట్టుకున్నారని, ప్రజలు ఆయనకు ఓటువేసి ఆశీర్వదిం చాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మహిళా నేతలు అపూర్వ, కర్తం జ్యోతి, వెంకటాచలం హిమబిందు, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇనమడుగులో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-కోవూరు

రాష్ట్ర లోటు బడ్జెట్లో ఉన్న కరోనా సమయంలో అనేక ఇబ్బందులు వచ్చినా, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. కోవూరు మండలం, ఇనమడుగు గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పుట్టిన గడ్డకు ఏదో సేవ చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి తనకు ఇటువంటి మంచి అవకాశాన్ని కల్పించారన్నారు. ఇందుకు ముందుగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లోనే ప్రధానంగా కోవూరు నియోజకవర్గంలోనే పేదలకు పెత్తందారులకు యుద్ధం జరుగుతుందన్నారు. కోట్లాది రూపాయలు డబ్బు ఉంటే సరిపోదని, భారతదేశంలో ఎంతోమందికోట్లు ఉన్న వ్యాపారవేత్తలు అనేకమంది ఉన్నారన్నారు. వారెవ్వరూ మంత్రులు, ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు కాలేదన్నారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటిని పరిష్కరించే వ్యక్తికీ సముచిత స్థానం రాజకీయంలో ఉంటుందన్నారు.కార్యక్రమంలో దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, రామి రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, శివుని నరసింహారెడ్డి, నలుబోలు సుబ్బారెడ్డి, కవరగిరి శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదిస్తున్న దృశ్యం

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

రాష్ట్రం అభివృద్ధి సాధించాలన్న, ఇంటింటికి సంక్షేమ పథకాలు చేరాలన్న నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26వ డివిజన్, విక్రమ్ నగర్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే ప్రపంచ నగరాలతో పోటీపడేవిధంగా అద్భుత రాజదాని కావాలంటే మళ్లీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందన్నారు. గత తొమ్మిదేళ్లుగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నా శక్తికి మించి కృషి చేశానని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉన్నానన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనను అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి, గెలిపించాలన్నారు. మహిళలు పెద్దఎత్తున పాల్గొని, అక్షింతలు వేసి ఆయనను ఆశీర్వదించారు.

పోలింగ్ కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని రామనాయుడుపల్లి పోలింగ్ కేంద్రాన్ని ఆదివారం ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి పరిశీలించారు. కేంద్రం చుట్టు పక్కల పరిసరాలను పరిశీలించి బూత్ లెవెల్ అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించేకునే ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

దర్గాలో ప్రార్థనలు చేస్తున్న నటుడు సుమన్

కసుమూరు దర్గాలో

నటుడు సుమన్ ప్రార్థనలు

ప్రజాశక్తి-వెంకటాచలం :దక్షిణ భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కసుమూరు మస్తాన్ వలి దర్గాను ఆదివారం ప్రముఖ సినీ నటుడు సుమన్ దర్శించు కున్నారు. దర్గా ముజావర్లు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుమన్ పేరిట ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కేఎస్ ఆసిఫ్, ఎంఎస్ మహమ్మద్, ఎంఎస్ దస్తగిరి, రషీద్ పాల్గొన్నారు.

ఉలవపాడులో ప్రచారం చేస్తున్న దృశ్యం

ఉలవపాడులో రాజేష్ ప్రచారం

ప్రజాశక్తి-ఉలవపాడు

ఉలవపాడులో కందుకూరు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి ఇంటూ రాజేష్ ప్రచారం చేశారు. ఆదివారం కందుకూరు మాజీ శాసనసభ్యులు దివి శివరాం, ఇంటూరి రాజేష్‌లకు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని గ్రామ గ్రామాల నుండి వచ్చిన ప్రజానీకం తో ట్రంకు రోడ్డు లో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడారు. డాక్టర్ దివి శివరాం తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇండియా బ్లాక్ నాయకులు

25,25,27 తేదీల్లో

ఇండియా బ్లాక్ ఎంపి అభ్యర్థి కె. రాజు ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : నెల్లూరు పార్లమెంట్ ఇండియా బ్లాక్ కాంగ్రెస్ అభ్యర్థి కొప్పుల రాజు కందుకూరు అసెంబ్లీ నియోజ కవర్గంలో కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా ఈనెల 25, 26 ,27 తేదీల్లో సుడిగాలి పర్యటనలు నిర్వహిస్తారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ తెలిపారు. ఆయన ఆదివారం పార్టీ కార్యాలయంలో కందుకూరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌస్ మొయిద్దీన్ సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జ్ బి సురేష్ ,సిపిఎం నాయకులు ఎస్ఎ గౌస్ లతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. శ్రీపతి సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కందుకూరు నియోజకవర్గానికి విడదీయరాని బంధం ఉందన్నారు. యువనేత రాహుల్ గాంధీ కి అత్యంత సన్నిహితుడైన మాజీ ఐఎఎస్ అధికారి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు కొప్పుల రాజు నెల్లూరు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కందుకూరు ప్రజల ముందుకు రావడం సంతోషకరమన్నారు. కేంద్ర నిధులతో కందుకూరు నియోజకవర్గాన్ని సస్యశ్యా మలం చేస్తామన్నారు. ఎన్నికలలో కొప్పుల రాజు ని ఎంపీగా,గౌస్ మొయిద్దీన్‌ను ఎంఎల్‌ఎగా గెలిపించాలని కోరారు. సిపిఐ, సిపిఎం, ఆప్ అనేతలతోపాటు యువజన కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

ఇండియా బ్లాక్ అభ్యర్థులను ఆదరించండి

ప్రజాశక్తి-నెల్లూరు

పేద ప్రజల సమస్యల పరిష్కారమే తన ఆశయంగా చేసుకొని సిపిఎం పనిచేస్తుందని, ఈ నేపథ్యంలో చాలా కాలం తరువాత నగర నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని మూలం రమేష్ పిలుపు నిచ్చారు. ఆదివారం నెల్లూరు నగరంలోని రేబాల వీధి, స్టోన్ హౌస్ పేట, తడికల బజారు సెంటర్, రామచంద్రపురం ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, వామపక్ష నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం ప్రజా సమస్యల పరిష్కారమే తన అజెండాగా పెట్టుకొని పనిచేస్తుందరన్నారు. కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ, విసికె వంటి అనేక పార్టీలు కలిసిన ఇండియా బ్లాక్ అభ్యర్థులుగా నగర అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా తాను , పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొప్పోలు రాజు పోటీ చేస్తున్నారన్నారు. నగరంలో కార్మిక, కర్షక ఉద్యమాలకు తమ పార్టీ శ్రీకారం చుట్టి వారి సమస్యల పరిష్కారానికి సిపిఎం కృషి

ఓటర్లను అభ్యర్థిస్తున్న ఇండియా బ్లాక్ నగర నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి మూలం రమేష్

చేసిందన్నారు. తడికల బజారు సెంటర్లో బాబు జగ్జీవన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. 39, 40వ డివిజన్‌లోని 3 దళాలు 30 మంది రాగిశెట్టి సెంటర్ రొట్టెల వారివీధి రామిరెడ్డి పేట. చంబాడి వారి తోట. యాదవ్ వీధి. మూలపేట ప్రాంతాల్లో సిపిఎం శాఖ సభ్యులు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. 17వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కొరువారి కండ్రిగ మిట్టపాలెం, ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నజీర్, ప్రసాద్, మధు, పాల్గొన్నారు. 14,7వ డివిజన్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నూరు భాస్కరయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, కె.అజయ్ కుమార్, కత్తి.శ్రీనివాసులు, జి. నాగేశ్వరరావు, శివశంకర్, సుధాకర్, మాలకొండయ్య, అజీజ్, దాము, ప్రజానాట్యమండలి నాయకులు పాటల శీనయ్య, రూరల్ నాయకులు కిన్నెర కుమార్ పాల్గొన్నారు.

13వ డివిజన్‌లో:నగర అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న మూలం రమేష్‌ను గెలిపించాలని కోరుతూ 13వ డివిజన్ ప్రాంతంలోని పలువోట్ల సిపిఎం నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివారం 13వ డివిజన్లోని కువారి కండ్రిక మిట్టపాలెం బలిజిపాలెంలో ఈరోజు విస్తతంగా ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఎస్.కె నజీర్ మాట్లాడారు. పార్లపల్లి శ్రీనివాసులు బొత్స ప్రసాదు, మళ్లీ మధు, నరసింహులు, ఉప్పు మస్తాను, నాగార్జున వాటం బెట్టి మణి తదితరులు పాల్గొన్నారు. 44వ డివిజన్ ప్రాంతంలోనిఇండియా బ్లాక్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారు.

బి-ఫామ్ అందుకున్న 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలుస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నుంచి బి ఫామ్ అందుకున్నారు. నాగేశ్వరరావు అభ్యర్థిగా ప్రకటించక ముందు తెలుగుదేశం పార్టీలో ఉన్న కొద్దిపాటి అసంతృప్తి వాదులు ఆయనకు పార్టీ టికెట్ రాదని చెబుతూ వచ్చారు. టికెట్ ప్రకటించిన తర్వాత వారి ఆశలు అడియాశలు అయ్యాయి. అభ్యర్థత్వం ప్రకటించిన తర్వాత కూడా నాగేశ్వరరావును అభ్యర్థిగా మారుస్తారని కొందరు ప్రచారం చేస్తూ వచ్చారు. స్వాక్షత మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ కూడా నాగేశ్వరరావును అభ్యర్థిగా మార్చాలని అధిష్టానాన్ని కోరారు. మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం రెండు రోజుల కిందట పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్రంలో కొన్ని పార్టీ టికెట్లు మార్చే అవకాశం ఉందని దానిలో కందుకూరు ఉందని అందుకు చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. వారి మాటలకి ఏమాత్రం విలువ లేకుండా ఆదివారం నాగేశ్వరరావుకు తెలుగుదేశం పార్టీ బీఫామ్ అందజేసింది. ఎన్నికల బరిలో గెలిచి రావాలని చంద్రబాబు నాయుడు కోరడం అసంతృప్త వాదులకు గొంతులో పచ్చి ఎలక్కాయ పడినట్లు అయింది.

చంద్రబాబునాయుడు నుంచి బి ఫామ్ అందుకుంటున్న ఇంటూరి నాగేశ్వరరావు

పార్టీ విజయానికి సహకరించండి..

మాజీ ఎంఎల్‌ఎ 'పోతుల'తో 'వేమిరెడ్డి' భేటి

ప్రజాశక్తి - కందుకూరు :

కందుకూరు నియోజ కవర్గంలో టిడిపి విజయానికి సహకరించాలని నెల్లూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావుకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం టంగుటూరులోని పోతుల రామారావు స్వగృహంలో ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి పోతులను కలిసి ఈ మేరకు చర్చించారు. ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజ కవర్గంలో పార్ల మెంట్ అభ్యర్థిగా తనకు, పార్టీ ఎంఎల్‌ఎ అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు కోసం గెలుపునకు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు పూర్తి స్థాయిలో సహకరిస్తారా అన్నది ఆసక్తికరంగా ఉంటుందని అంటున్నారు.

పోతుల రామారావుతో మాట్లాడుతున్న నెల్లూరు టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి

సహకరించాలని కోరారు. వేమిరెడ్డి విజ్ఞప్తి పట్ల పోతుల రామారావు సాను కూలంగా స్పందించినట్లు ఆయన సన్నిహితులు చెబుతు న్నారు. ఇటీవల వరకూ కందుకూరు నియోజకవర్గంలో టిడిపి నెలకొన్నాయి. పోతుల రామారావు సన్నిహితులు పలువురు మాట్లాడుతూ కందుకూరు టిడిపి అభ్యర్థిని అధిష్టానం ప్రకటించే సమయంలో పోతులకు కనీస సమాచారం ఇవ్వలేదని, అందువల్లనే ఆయన అధిష్టానం తీరుపై కొంత అసంతృప్తిగా ఉన్నట్లు చెబుతున్నారు. ఆదివారం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి వినతి పైనా, దీనికి ముందు కందు కూరు అసెంబ్లీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఈనెల 23వ తేదీన తన నామినేషన్ ప్రక్రియకు హాజరు కావాలని పోతులకు చేసిన విజ్ఞప్తులకు పూర్తిస్థాయిలో అయినా స్పందిస్తారా లేదా అన్నది చూడాలి. దీనిపై వేమిరెడ్డి సన్నిహితులు సైతం కందుకూరు మాజీ ఎంఎల్‌ఎ పోతుల రామారావు పార్టీ విధేయులుగా ఉన్నారని, తప్పకుండా తమ విజయా నికి ఆయన సహకరి స్తారన్న ఆశాభా వాన్ని వారు వ్యక్తం చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెంట నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టంగుటూరు టిడిపి నాయకులు కె నాగశ్రీను, చిడిపోతు వెంకటేశ్వర్లు, పమిడి తులసీ రావు, చిడిపోతు కోటేశ్వరరావు, కసుకుర్తి శ్రీధర్ ఉన్నారు.